కరపత్రం తెలుగు దిన పత్రిక

గురువారం మార్చి 26, 2026

# మూఢనమ్మకాలు మనిషిని మూర్ఖుడిగా మారుస్తాయి

## -- ప్రజలు చైతన్యవంతులు కావాలి

**జమ్మికుంట, మార్చి 25 కరపత్రం ప్రతినిధి**

గండ్రపల్లి గ్రామంలో గత నెల రోజులుగా యాదృచ్ఛికంగా జరుగుతున్న మరణాల నేపథ్యంలో గ్రామంలో చేతబడి, బాణామతి జరుగుతున్నాయనే అపోహలు వ్యాపించాయి. దీంతో గ్రామానికి కీడు సోకిందని భావించిన గ్రామ ప్రజలు ఊరిని విడిచి పొలిమేరల వద్ద ఉదయం నుంచి రాత్రి వరకు గడుపుతున్న పరిస్థితి నెలకొంది.

ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల ఆదేశాల మేరకు వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ, గ్రామ సర్పంచ్ తోట కవిత లక్ష్మణ్ ఆధ్వర్యంలో గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో పర్యటిస్తూ చేతబడి, బాణామతి వంటి మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా డాక్టర్ వరుణ మరియు సర్పంచ్ తోట కవిత లక్ష్మణ్ మాట్లాడుతూ, ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ మూఢనమ్మకాలను నమ్మకూడదని సూచించారు. అనారోగ్యం వచ్చినప్పుడు మూఢనమ్మకాల జోలికి పోకుండా సమీపంలోని ప్రభుత్వ వైద్య సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. మూఢనమ్మకాలు మనిషిని మూర్ఖుడిగా మార్చడమే



కాకుండా, సమాజానికి కూడా హానికరమని పేర్కొన్నారు.

అలాగే వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, గ్రామస్తులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. చిన్నపాటి ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి తగిన మందులు పంపిణీ చేశారు.

హెల్త్ ఎడ్యుకేటర్ అడిదెల మోహన్ రెడ్డి మాట్లాడుతూ వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు సూచనలు అందించారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని, అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. బయటకు వెళ్లేటప్పుడు గొడుగు, టోపీ,



తలపాగా వాడటం, తెల్లని పత్తి దుస్తులు ధరించడం మంచిదని సూచించారు. ఉదయం, సాయంత్రం ఎండ తక్కువగా ఉన్న సమయంలోనే పనులు చేసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోట కవిత లక్ష్మణ్, ఉప సర్పంచ్ మేక బీరేందర్, వైద్యాధికారి డాక్టర్ వరుణ, డాక్టర్ కార్తీక్, హెల్త్ ఎడ్యుకేటర్ అడిదెల మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ అరుణ, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి రాము, ఏఎన్ఎం మణెమ్మ, ఆశా కార్యకర్త దీపిక, కారోబార్ పురషోత్తం రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ హాస్పిటల్ కరీంనగర్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహణ

**– వీణవంక, మార్చి 25 (జాతీయ భూమి ప్రతినిధి):**
**– కరీంనగర్ జిల్లా వీణవంక మండలం గంగారంఆదర్శ హాస్పిటల్ కరీంనగర్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహణ**

**వీణవంక, మార్చి 25 కరపత్రం ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా వీణవంక మండలం గంగారం గ్రామంలో కీర్తిశేషులు కరివేద సదాశివరెడ్డి జ్ఞాపకార్థం ఆదర్శ హాస్పిటల్ కరీంనగర్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 9 గంటల నుండి ఉచిత మెగా వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం విశేషంగా నిలిచింది.

ఈ సందర్భంగా ఆదర్శ హాస్పిటల్ సీఈఓ డా. కరివేద సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, తమ తండ్రి కరివేద సదాశివరెడ్డి జ్ఞాపకార్థం ప్రజలకు ఉపయోగపడే విధంగా ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.

గత 25 సంవత్సరాలుగా తమ తండ్రి ఉత్తర తెలంగాణ ప్రాంతంలో రైతులకు వరి, మొక్కజొన్న విత్తనాలు అందజేస్తూ వారి అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని గుర్తుచేశారు. రైతు సంక్షేమం కోసం పనిచేసిన ఆయన సేవలను స్మరించుకుంటూ, అదే సేవా భావంతో ఇప్పుడు ఆరోగ్య రంగంలో కూడా ప్రజలకు సేవ చేయాలని నిర్ణయించుకున్నామని పేర్కొన్నారు.

ఈ వైద్య శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని గ్రామ ప్రజలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు పంపిణీ చేశారు. సాధారణ వ్యాధులు, మహిళా ఆరోగ్యం, కిడ్నీ సమస్యలు, శస్త్రచికిత్స అవసరాలపై సలహాలు, క్యాన్సర్ అవగాహన వంటి విభిన్న సేవలను అందించారు.

కార్యక్రమానికి హాజరైన గ్రామ సర్పంచ్ తనకు సంధ్య మాట్లాడుతూ, తమ గ్రామంలో ఇలాంటి ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం






చేసుకోవాలని కోరారు. అనంతరం ఆదర్శ హాస్పిటల్ వైద్య బృందాన్ని సన్మానించారు.

ఈ శిబిరంలో డా. సునిల్ రాజు (జనరల్ సర్జన్), డా. ఉదయ్ (కిడ్నీ నిపుణులు), డా. ఆడెపు మానస (గైనకాలజిస్ట్), డా. చేతన (క్యాన్సర్ నిపుణులు), డా. మానసతో పాటు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ఉపసర్పంచ్ కొండ వేణి హరీష్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ నరహరి తిరుపతిరెడ్డి, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు భారీగా హాజరయ్యారు.

గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడంతో ఈ ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతంగా కొనసాగింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలని ఆదర్శ హాస్పిటల్ నిర్వాహకులు సంకల్పించారు. గ్రామంలో కీర్తిశేషులు కరివేద సదాశివరెడ్డి జ్ఞాపకార్థం ఆదర్శ హాస్పిటల్ కరీంనగర్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 9 గంటల నుండి ఉచిత మెగా వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం విశేషంగా నిలిచింది.

ఈ సందర్భంగా ఆదర్శ హాస్పిటల్ సీఈఓ డా. కరివేద సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, తమ తండ్రి కరివేద సదాశివరెడ్డి జ్ఞాపకార్థం ప్రజలకు ఉపయోగపడే విధంగా ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.

గత 25 సంవత్సరాలుగా తమ తండ్రి ఉత్తర తెలంగాణ ప్రాంతంలో రైతులకు వరి, మొక్కజొన్న విత్తనాలు అందజేస్తూ వారి అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని గుర్తుచేశారు. రైతు సంక్షేమం కోసం పనిచేసిన ఆయన సేవలను స్మరించుకుంటూ, అదే సేవా భావంతో ఇప్పుడు ఆరోగ్య రంగంలో కూడా ప్రజలకు సేవ చేయాలని నిర్ణయించుకున్నామని పేర్కొన్నారు.

ఈ వైద్య శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని గ్రామ ప్రజలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు పంపిణీ చేశారు. సాధారణ వ్యాధులు, మహిళా ఆరోగ్యం, కిడ్నీ సమస్యలు, శస్త్రచికిత్స అవసరాలపై సలహాలు, క్యాన్సర్ అవగాహన వంటి విభిన్న సేవలను అందించారు.

కార్యక్రమానికి హాజరైన గ్రామ సర్పంచ్ తనకు సంధ్య మాట్లాడుతూ, తమ గ్రామంలో ఇలాంటి ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఆదర్శ హాస్పిటల్ వైద్య బృందాన్ని సన్మానించారు.

ఈ శిబిరంలో డా. సునిల్ రాజు (జనరల్ సర్జన్), డా. ఉదయ్ (కిడ్నీ నిపుణులు), డా. ఆడెపు మానస (గైనకాలజిస్ట్), డా. చేతన (క్యాన్సర్ నిపుణులు), డా. మానసతో పాటు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ఉపసర్పంచ్ కొండ వేణి హరీష్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ నరహరి తిరుపతిరెడ్డి, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు భారీగా హాజరయ్యారు.

గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడంతో ఈ ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతంగా కొనసాగింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలని ఆదర్శ హాస్పిటల్ నిర్వాహకులు సంకల్పించారు.

# రామగుండాన్నీ సుందర నగరంగా అభివృద్ధి చేయడానికి సహకరించాలి

**కరపత్రం ప్రతినిధి మార్చి 25:**

రామగుండం నగరాన్ని సకల వసతులతో కూడిన సుందర నగరంగా అభివృద్ధి చేయడానికి సహకరించాలని మేయర్ మహంకాళి స్వామి కోరారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో బుధవారం బడ్జెట్ ప్రత్యేక సమావేశంతో పాటు మొదటి సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సమావేశాలకు అధ్యక్షత వహించిన మేయర్ మాట్లాడుతూ 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక తో పాటు పలు సందర్భాలలో క్షేత్ర స్థాయిలో పర్యటించి సానిటేషన్ లోపాలను గుర్తించడం జరిగిందని అన్నారు. వాటిని సవరించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని వివరించారు. ఎంఎల్ఎ సూచనల మేరకు ఆర్ఎఫ్సిఎల్ సి వారు సి ఎస్ ఆర్ ద్వారా 550 స్ట్రీట్ లైట్స్ ఇచ్చి మరో వెయ్యి లైట్లు ఇవ్వడానికి అంగీకరించారని తెలిపారు. సానిటేషన్ కు సంబంధించి ట్రాక్టర్లు, స్వచ్ఛ ఆటోలు కూడా సిఎస్ఆర్ లో కింద ఇవ్వాలని కోరడం జరిగిందని అన్నారు. ఇంటి నుండి చెత్త బయటకు రాకుండా మునిసిపల్ వాహనం ద్వారా తీసుకువెళ్ళాలనే లక్ష్యంతో పని





చేస్తున్నామని అన్నారు. వంద శాతం పన్నులు వసూలు చేసినా జీతాలకు, కరెంట్ బిల్లులకు సరిపడా ఆదాయం రావడం లేదని అన్నారు. ప్రతి ఇంటి కొలతలు తాజాగా తీసుకోవడంతో పాటు ప్రతి నిర్మాణానికి పన్ను విధించి ఆదాయం పెంపొందించడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎంఎల్ఎ చొరవతో అభివృద్ధి పనులకు నిధుల కొరత లేదని అన్నారు. ఇతర విభాగాలు కాకుండా మున్సిపల్ కార్పొరేషన్, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా 567 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పరిపాలించిన పదేండ్ల కాలంలో అభివృద్ధి, సంక్షేమం కొరకు రూ.260 కోట్లు వెచ్చిస్తే రాజ్ ఠాకూర్ ఎం ఎల్ ఎ అయిన తరువాత కేవలం రెండేండ్ల కాలంలోనే 560 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. మరో 336 కోట్ల రూపాయలు వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం విడుదల చేయాలని ఎంఎల్ఎ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు ప్రతిపాదనలు సమర్పించడం జరిగిందని అన్నారు. ఎంఎల్ఎ, మంత్రి శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి, మున్సిపల్ శాఖా మంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ నుండి మరిన్ని నిధులు రానున్నాయని అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ 2026-27 ఆర్థిక సశీవత్సరపు బడ్జెట్ వాస్తవాలకు దగ్గర ఉండే అంచనాలతో తయారు చేయడం జరిగిందని అన్నారు. కాగా ప్రతపాదించిన బడ్జెట్ లో 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఆదాయం రూ 248 కోట్ల 66 లక్షల 51 వేలు కాగా వ్యయం 220 కోట్ల 57లక్షల 76 వేలు, మిగులు రూ 28 కోట్ల 8 లక్షల 75 వేలుగా అంచనా వేయడం జరిగిందని అన్నారు. బడ్జెట్ ప్రతిపాదనలకు సభ్యులు బల్లలు చరించి ఆమోదం తెలిపారు. అనశీతరం మొదటి సాధారణ సమావేశం నిర్వహించారు. ఇందులో ఎనిమిది అంశాలు ప్రవేశ పెట్టగా అన్నీ ఆమోదించారు. నగర పాలక సంస్థలో ఔట్ సోర్స్, కాంటాక్ట్ విధానంలో ఆయా విభాగాలలో పని చేస్తున్న సిబ్బందికాల పరిమితిని మరో ఏడాది పొడిగిస్తూ తీర్మానం చేశారు. ఆ తరువాత పలువురు కార్పొరేటర్లు తమ డివిజన్ సమస్యలను దృష్టికి తీసుకువచ్చారు. ఈ సంధర్భంగా మేయర్ మాట్లాడుతూ కార్పొరేటర్లు దృష్టి కి తెచ్చిన సమస్యలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పరిష్కరించాలని అన్నారు. ప్రతి డివిజన్ లో వీధి దీపాలు ఏర్పాటు చేయించడానికి చర్యలు తీసుకుంటునట్లు తెలిపారు. త్వరలో 1.25 కోట్ల విలువైన టెండర్లు తెరిచి అభివృద్ధి పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. కాగా అభివృద్ధి చెందిన నగరాలలో అమలవుతున్న విధానాలను అధ్యయనం చేయడానికి స్టడీ టూర్ ఏర్పాటు చేయాలని పలువురు కార్పొరేటర్లు కోరారు. ఈ సమావేశాల్లో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణ శ్రీ, కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ, సింగరేణి, ఎన్టిపీసి, ఎన్పిడిసిఎల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రామకళ్యాణానికి విస్తృత ఏర్పాట్లు



**– రాజన్న ఆలయ ఈవో ఎల్. రమాదేవి**

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 27న జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణోత్సవానికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని ఈవో ఎల్. రమాదేవి తెలిపారు. బుధవారం ఆలయ అధికారులతో కలిసి పార్కింగ్ ప్రాంగణం సహా ఏర్పాట్లను పరిశీలించి, భక్తులకు సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. కళ్యాణ వేదిక, ఎల్‌సీడీ స్క్రీన్లు, అన్నప్రసాదం పంపిణీ, త్రాగునీరు, శానిటేషన్, బారికేడ్లు, పార్కింగ్ తదితర అంశాలపై సమీక్షించారు. భక్తులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిఈ మధు రఘునందన్, ఏఈఓ శ్రవణ్ కుమార్, అధికారులు ఈవో సిసి నూగూరి లోకేష్, స్వితిన్ పాల్గొన్నారు.

# నేడు శ్రీ లక్ష్మినారాయణ స్వామి దేవాలయములో హుండీల లెక్కింపు

**కరపత్రం ప్రతినిధి మంథని మార్చి 25**



మంథని, మార్చి 25: మంథని పట్టణంలోని శ్రీ లక్ష్మినారాయణ స్వామి దేవాలయములోని హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని గురువారం ఉదయం 11:30 గంటలకు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించనున్నట్లు శ్రీలక్ష్మినారాయణ స్వామి దేవాలయ కార్యనిర్వాణాధికారి ముద్దసాని శంకర్ తెలిపారు. ఆలయ ఆవరణలో నిర్వహించే హుండీ లెక్కింపు కార్యక్రమానికి భక్తులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ పై పోలీసుల కఠిన చర్యలు

**– 84 మందికి జరిమానాలు విధించిన కోర్టు**



**జాతీయ భూమి ప్రతినిధి వేములవాడ**

వేములవాడ పట్టణంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడ్డ 84 మందిని బుధవారం కోర్టులో హాజరుపరచగా 17 మందికి 5000రూపాయలు, 21 మందికి 4000 రూపాయలు, 46 మందికి 2000 చొప్పున ప్రథమ శ్రేణి న్యాయమూర్తి జ్యోతిర్మయి జరిమానాలు విధించినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా మందుబాబులకు పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించి ఇకపై మద్యం సేవించి వాహనాలు నడపబోమని ప్రతిజ్ఞ చేయించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పై రోజూ తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై రామ్మోహన్ గౌడ్, ట్రాఫిక్ ఆర్ఎస్ఐ సముద్రాల రాజు పాల్గొన్నారు.

# చేపల వేటకు వెళ్లిన వ్యక్తి చెరువులో ప్రమాదవశాత్తుగా మృతి

**– మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం అందుగులపల్లి గ్రామంలో విషాదం**
**– కన్నీరు మునిరైన గ్రామస్తులు**

**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట మార్చ్ 25**



మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం అందుగుళ్లపల్లి గ్రామంలో మంగళవారం అర్ధరాత్రిచేపల వేటకు వెళ్ళిన ఒక వ్యక్తి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన ఘటన వెల్దుర్తి మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు.. మండల పరిధిలోని అందుగులపల్లి గ్రామానికి చెందిన నడిపెల గోపాల్ (45) అనే వ్యక్తి పెద్ద చెరువులో మంగళవారం అర్ధరాత్రి చేపల వేటకు వెళ్లారు ప్రమాదవశాత్తు నీటిలో మునిగి గల్లంతయ్యారు. విషయం తెలుసుకున్న నర్సాపూర్అగ్నిమాపక అధికార సిబ్బంది సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. బుధవారం ఉదయం మృతదేహాన్ని అధికారులు వెలికి తీశారు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక వెల్దుర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి పోస్ట్ మాస్టర్ నిమిత్తం తరలించారు స్థానిక అందుగులపల్లి సర్పంచ్ యాదుల్ గ్రామ ప్రజలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు అందుగులపల్లి గ్రామంలో తాను అందరితో ఎంతో ప్రేమ ఆప్యాయతతో ఉండి తాను బోరు బావి పనులను దీవించుకొని తానంత తానే పనులు చేసుకునేవాడని అతని మరణం విన్న గ్రామ ప్రజలు ఎంతో కంటతడి పెట్టారని అతనికి కూతురు కుమారుడు భార్య ఉన్నారని అతని మరణంతో అతని కుటుంబం శోకాసముద్రంలో మునిగారని తాను మరణం చెందాడు అంటే గ్రామంలోని ఎవరు నమ్మలేని పరిస్థితులు ఏర్పడ్డాయని గ్రామస్తులు తెలియజేశారు